నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం
23 జనవరి
2025
పేజీలు 8

## గుంటూరు పల్నాడు







## టిడ్కో సముదాయంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడ్కో వాసులు**

**500 మంది విద్యార్థులకు విద్యాకానుక కిట్స్ పంపిణీ చేసిన టిడ్కో కమిటీ**

**మన మంగళగిరి మన లోకేష్ నినాదంతో మార్మోగిన టిడ్కో సముదాయం**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచిస్థాయికి చేరుకోవాలని టీడీపీ నేతలు అన్నారు. 23వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి పట్టణం పియంఎవై-ఎన్టీఆర్ నగర్(టిడ్కో) సముదాయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఒక రోజు ముందుగానే టిడ్కో టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు కేక్ కట్ చేసి 500 మంది విద్యార్థులకి విద్యాకానుక కిట్స్ పంపిణీ చేశారు. నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, షార్ప్నర్, యరేజర్, స్కేల్ తో పాటు బిస్కెట్ లు, చాకొలేట్ వస్తువులతో కూడిన కిట్స్ అందజేశారు. మంత్రి నారా లోకేష్ కు పెద్ద ఎత్తున ముందస్తుగా **మిగతా 3వ పేజీలో**



## నగర కమిషనర్‌కు మేయర్ సవాల్

- **11 నుండి 1:00 గంట వరకు ఆఫీస్ లోనే ఉంటా..**
- **నీలో నిజాయితీ ఉంటే ఫైలు పంపించు**
- **బుడమేరు వరద బాధితులకు ఖర్చు పెట్టిన నిధుల లెక్కలు ప్రజలకు చెప్పాలి**
- **కమిషనర్ తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలి**
- **విలేకరుల సమావేశంలో మేయర్ మనోహర్ నాయుడు**

**గుంటూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు చిత్తశుద్ధి ఉంటే గురువారం మధ్యాహ్నంలోపు బుడమేరు వరద బాధితుల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన రూ. 9.24 కోట్ల విలువైన నిధులకు సంబంధించిన ఫైలు తన కార్యాలానికి పంపించాలని, లేదా అవినీతిపరుడని ఒప్పుకోవాల్సి ఉంటుందని గుంటూరు నగర మేయర్ కామటి శివ నాగ మనోహర్ నాయుడు బుధవారం సవాల్ విసిరారు. మీడియా సంస్థల ద్వారా మేయర్ ఛాంబర్ కు ఫైల్ ను పంపించానని ప్రచారం **మిగతా 3వ పేజీలో**




## డివైడర్లు, గోడలపై పోస్టర్లు అంటించడంపై నిషేధం



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణ పరిశుభ్రత విషయంలో చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ రోజువారీ పర్యటనల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని డివైడర్లు మరియు గోడలపై సినిమా పోస్టర్లు, మతపరమైన పోస్టర్లు మరియు వ్యాపార ప్రకటనల పోస్టర్లను అతికించకుండా పౌరులకు, వ్యాపార యజమానులకు మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ పడితే అక్కడ పోస్టర్లు అంటించడం వల్ల పట్టణం యొక్క విజువల్ అప్పీరెన్స్ మరియు పరిశుభ్రత దెబ్బతింటుందని,ఆకర్షణీయమైన పోస్టర్స్ చూస్తూ వాహనదారుల దృష్టి మరలడం వల్ల ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని , గోడలకు అతికించిన పోస్టర్స్ పశువులు తినడం వల్ల పశు వులు అనారోగ్యం బారిన పడటం వంటి కారణముల రీత్యా పోస్టర్స్ ని అతికించకుండా మున్సిపాలిటీ గుర్తించిన అధీకృత స్థలములలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో స్థానిక వార్తాపత్రికలు మరియు మ్యాగజైన్లలో ప్రచారాలను నిర్వహించుకోవలెనని తెలియజేశారు.

## విజయ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**నూజండ్ల మేజర్ న్యూస్ :** వినుకొండ పట్టణంలోని విజయ నర్సింగ్ హెూం పిల్లల డాక్టర్ మక్కెన ప్రసన్న ఆధ్వర్యంలో మండల కేంద్రం నూజండ్ల లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరమునకు గ్రామంలోని పిల్లలు,పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ శిబిరం లో వైద్య పరీక్షలు చేయించుకొన్నారు. అనంతరం విజయ నర్సింగ్ హెూం యాజమాన్యం డాక్టర్ మక్కెన ప్రసన్న వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమం లో విజయ నర్సింగ్ హెూం సిబ్బంది మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పనులు పరిశీలన



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరు అయ్యి పూర్తి చేసిన పనులు సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలను పరిశీలించడం జరిగిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఆంజనేయరాజు, టెక్నికల్ అసిస్టెంట్స్ భాస్కరరెడ్డి,సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : పశు వైద్య సంచాలకులు రాధాకృష్ణ




యడ్లపాడు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 20 వ తేదీ నుండి 31 వ తేది వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరములలో భాగంగా మండలంలోని జగ్గాపురం పశువైద్యశాల పరిధిలోని జాలాది గ్రామము లో బుధవారం యడ్లపాడు ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వై రాధాకృష్ణ ఆధ్వర్యంలో డాక్టర్ పి. కిరణ్మయి పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వై రాధాకృష్ణ పశుపోషకులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం పశుపోషకులకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు , నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ పశు వైద్య శిబిరం లో 116 దూడలకు నట్టల నివారణ మందులు , 28 పశువులకు గర్భకోశ వ్యాధికోశ వ్యాధులకు చికిత్సలు, 32 సాధారణ చికిత్సలు, 24 పశువులకు చూడు పరీక్షలు, 216 గొర్రెలకు , మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యానిమల్ హస్బండ్రీ అసిస్టెంట్లు లిఖిత , సాయి గోపికృష్ణ, , తుర్లపాడు గ్రామ గోపాలమిత్ర సామినేని వరప్రసాద్ , సిబ్బంది చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా పనిచేయాలి : జీవీ






వినుకొండ మేజర్ న్యూస్ : వినుకొండలో వైకాపాకు గట్టి షాక్, తెదేపాలో చేరిన నలుగురు వైకాపా కౌన్సిలర్లు చీఫ్ విప్ జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన సమక్షంలో తెదేపాలో చేరారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన తరుణంలో ఉన్నామని, ఈ క్రమంలో ఎవరు కలసి వచ్చినా కలుపుకుని ముందుకు వెళ్తామన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. గంజాయి, గుట్కా, గుండాయిజ, రౌడీయిజం లేని అభివృద్ధి మార్గంలో రాష్ట్రాన్ని నడిపించడమే కూటమి ప్రభుత్వ, ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం అన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో యువత పెడదోవ పట్టించే అనేకాంశాలు చూశామని, ఆ దుస్థితి మార్చుడానికి అంతా కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అరాచక శక్తుల మీద ఉక్కుపాదం మోపుతున్నాం. అభివృద్ధికి సహకరించే వారికి అండగా ఉంటాం. అదే నమ్మకంతో పార్టీలో చేరుతున్నవారందర్నీ అక్కున చేర్చుకుంటాం అని స్పష్టం చేశారు. వినుకొండ పురపాలక సంఘంలో బుధవారం వైకాపాకు గట్టి షాక్ తగిలింది. వైకాపాకు చెందిన ఐదుగురు కౌన్సిలర్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సమక్షంలో తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. జీవీ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వినుకొండ పురపాలక సంఘంలో 32 వార్డులకుగాను వైకాపా 28, తెదేపా 4 గెలిచింది. శాసనసభ ఎన్నికలకు ముందు ఇద్దరు వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరారు. ప్రస్తుతం ఐదుగురు కౌన్సిలర్లు తెదేపా చేరడంతో ఆ పార్టీ బలం 10కి చేరింది. 4, 11, 20, 21వ వార్డుల కౌన్సిలర్లు మహదేవ జమున ఇందుమతి, క్రిష్టం బ్రహ్మయ్య, నంది అంజలి, గర్రె శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ పులిపాటి రామారావు, నంది నరసింహారావు, 2వ సచివాలయం మహిళా కన్వీనర్ లక్ష్మీసామ్రాజ్యం, వైకాపా బూత్ కన్వీనర్ గోళ్ల రాజులు, దొంతు ఆంజనేయులు, తదితరులు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ రాష్ట్రాభివృద్ధిని గమనించి వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరినట్లు తెలిపారు. స్వచ్ఛందంగా పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా వినుకొండ నియోజకవర్గం, పల్నాడు జిల్లా అభివృద్ధే తన ధ్యేయమన్నారు . అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలుకనీవినీ ఎరగని రీతిలో 30వేల ఆధిక్యంతో గెలిపించారని, వినుకొండ టౌన్‌లో మరింత ఆదరించారన్నారు.. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా, భావితరాలు గుర్తు పెట్టుకునేలా పనిచేయాలని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రామలింగేశ్వరస్వామి ఆలయం, ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసి చూపిస్తామని ఇంటింటికీ మంచినీరు అందిస్తామని స్పష్టం చేశారు. శాశ్వత మంచినీటి పథకానికి పరిష్కారం చూపిస్తాం. స్టేడియం, షాదీఖానా, పార్క్, తితిదే కల్యాణమండపం పూర్తి చేస్తాం. ప్రజలందరి సహకారంతో వినుకొండ పట్టణాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళ్తాం. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికా ర్జున రావు, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు ప్రారంభం



**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండలం, శ్రీరాంపురం గ్రామంలో డ్రైనేజీ కాలువల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ టిడిపి నాయకులు దేశావత్ మల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, గ్రామ ప్రజలతో కలిసి పూడికతీత పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మురుగు నీటి పారుదల సమస్యను పరిష్కరించడంలో ఈ పనులు కీలకంగా మారనున్నాయి. డ్రైనేజీ కాలువలు పూడికతో నిండిపోవడం వల్ల మురుగునీటి పారుదల వ్యవస్థపై ప్రతికూల ప్రభావం ఏర్పడిందని మల్లయ్య నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బత్తుల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్థానిక పాలన బృందాల మధ్య సమన్వయంతోనే ఈ పనులు విజయవంతంగా పూర్తవుతాయని అన్నారు. అదేవిధంగా పూడికతీత పనులు పూర్తయ్యాక గ్రామంలో మురుగునీటి పారుదల సులభతరం అవుతుందని, గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు తమ సహకారాన్ని అందిస్తూ, ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతరం మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దేశావ్త్ మల్లయ్య నాయక్, బత్తుల రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు. పూడికతీత పనుల ప్రారంభించడం పట్ల గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. డ్రైనేజీ కాలువల శుభ్రతకు తీసుకున్న చర్యల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆపదలో ఉన్నవారికి కూటమి ప్రభుత్వంలో వేగంగా సాయం : చీఫ్ విప్ జీవీ





**వినుకొండ మేజర్ న్యూస్ :** వనికుంటలో అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన జీవీ, మక్కెన శివశక్తి ఫౌండేషన్ తరపున బాధితులకు ఆర్థిక సాయం అందజేసిన చీఫ్ విప్ జీవీ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత యంత్రాంగం వేగంగా స్పందిస్తోందన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వంతో పాటు వ్యక్తిగతంగా తమవైపు నుంచి కూడా కష్టంలో ఉన్నవారిని సత్వరమే ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈపూరు మండలం వనికుంటలో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన బాధితులను బుధవారం ఆయన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి పరామర్శించారు. వనికుంటలో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో బచ్చునబోయిన ఆంజనేయులు, షేక్ నన్నేసాలకు చెందిన 2 పూరిళ్లు దగ్ధం అయ్యాయి. అగ్నిప్రమాదంలో కాలిపోయిన రెండు ఇళ్లు, గాయపడిన గేదెలను పరిశీలించారు. అగ్నిప్రమాదం చాలా దురదృష్టకరమని, వీరికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. శివశక్తి ఫౌండేషన్ తరఫున బాధితులకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయంతో పాటు వంట సామగ్రి, నిత్యావసర సరకులు, బియ్యం, దుస్తులు అందించారు. అగ్నిప్రమాదంలో నిరాశ్రయులైన రెండు కుటుంబాలకు శాశ్వత ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సాయాన్ని త్వరగా అందజేయాలని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఆదేశించారు.

# తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన పవన్ కళ్యాణ్

- ప్రజల హృదయాల్లో జనసేనానిది శాశ్వతస్థానం
- జనం మదిని జయించిన జనసేన
- అవమానాలు... అవహేళనల నుంచి అత్యున్నత స్థానానికి జనసేన ప్రస్థానం
- దేశంలో వందశాతం విజయం సాధించిన ఏకైక పార్టీ జనసేన
- జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును శాశ్వతంగా కేటాయించటంపై రాష్ట్ర వ్యాప్తంగా వేడుకలు
- గుంటూరులో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసిన జనసేన జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి
- పెద్దఎత్తున పాల్గొన్న జనసైనికులు, వీరమహిళలు



**గుంటూరు మేజర్ న్యూస్ :** సినీ జగత్తులో ఎవరెస్ట శిఖరాన్ని అధిరోహించినా , నటుడిగా ఎంతో విశ్వ కీర్తిని అందుకున్నా తనకు తృప్తి లేదని దేశం కోసం , ఈ నేల కోసం , ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జనసేన పార్టీకి గాజు గ్లాస్ గుర్తును శాశ్వతంగా రిజర్వ్ చేయటంపై బుధవారం స్థానిక శ్రీనివాసరావుతోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద పార్టీ శ్రేణులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నాయి. బాణాసంచా కాలుస్తూ... స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ కుళ్ళు కుతంత్రాలు , కుల మత మౌఢ్యాలు , బంధుప్రీతీ , అవినీతితో కునారిల్లుతున్న రాష్ట్ర రాజకీయాల్లో మార్పు తీసుకురావాలన్న లక్ష్యంతో జనసేన ఏర్పడిందన్నారు. ఉన్నతమైన ఆశయాలు , అత్యున్నతమైన, బలమైన సిద్ధాంతాలే పునాదిగా నిర్మితమైందని పేర్కొన్నారు. జనసేన ప్రస్థానంలో ఎన్నో అవమానాలు , అవహేళనలు ఎదురైనా అన్నింటిని తట్టుకొని ప్రజాక్షేత్రంలో బలమైన శక్తిగా ఎదిగామని వ్యాఖ్యానించారు. తమ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అకారణంగా విమర్శలు చేస్తూ , ప్యాకెజీ స్టార్ అంటూ పదే పదే వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. చివరికి ఏ మాత్రం సంభందం లేని కుటుంబ సభ్యుల్ని సైతం దారుణంగా తిట్టినా విషాన్ని కంఠంలో దాచుకున్న శివుడిలా ప్రజల కోసం అవమానాలను పవన్ కళ్యాణ్ తన గుండెల్లో దాచుకున్నాడన్నారు ప్రజల కోసం అన్నార్థుల కోసం కార్మిక లోకం కోసం జనసేన సాగించిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరుస్తూ పోటీ చేసిన ప్రతీ చోట జనసేనను గెలిపించి ప్రజలు వంద శాతం సంపూర్ణ విజయాన్ని అందించారని ఆనందం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో గాజు గ్లాస్ గుర్తుపై వైసీపీ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు వాటిని బలంగా తిప్పికొట్టారన్నారు. గాజు గ్లాస్ షింక్ లో ఉండాలంటూ వ్యాఖ్యానించిన వైసీపీ ఫ్యాన్ ఆగింది కానీ గాజు గ్లాస్ మాత్రం ప్రజల హృదయాల్లో పదిలంగా ఉందన్నారు. గాజు గ్లాస్ గుర్తు కోసం కృషి చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ హరిప్రసాద్ , జనసేన లీగల్ టీమ్ కి ఆళ్ళ హరి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఐరా ఫౌండేషన్ అరుణ ,జనసేన జిల్లా కార్యదర్శి ఉప్పు రత్తయ్య ,నగర కార్యదర్శులు గాదె లక్ష్మణ్ రావు, మెహబూబ్ బాషా, బందారు రవీంద్ర, నవీన్, మారుతి కిషోర్ , డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, జడ సురేష్ , కొలసాని బాలకృష్ణ, కదిరి సంజీవ్, కలిచేటి హనుమంతరావు ,కోలా అంజి , ఇల్లా చిరంజీవి, వడ్డె సుబ్బారావు ,అలా కాసులు , రమేష్ ,నండూరి స్వామి , కుమారస్వామి, బాలు, శెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లండన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించిన కొండలరావుకి ఘనంగా సన్మానం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సేవలందిస్తు న్నందుకు గుర్తింపుగా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ స్కోప్ ఫౌండేషన్ డైరెక్టర్ దేవరపల్లి కొండలరావుకు లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించినందుకు గుంటూరు విజ్ఞాన మందిరంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొండలరావును శాలువాతో సత్కరించారు. అనంతరం భీమ సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం మాట్లాడుతూ కరోనా సమయంలో బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించారని, విద్యార్థులకు కావాల్సిన దుస్తులు, పుస్తకాలు పెన్నులు అందజేశారని నీలాంబరం కొనియాడారు. చారువాక యువజన అధ్యక్షులు విలియమ్స్ మాట్లాడుతూ పేదలకు సేవలు అందించడంలో ఎనలేని కృషి చేశారని , ఇలాంటి పురస్కారం ఆయనకు దక్కటం మాకు ఎంతో సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల విల్సన్, లాయర్ సంజీవరెడ్డి, అడ్వకేట్ సికా సురేష్, సాదు మాల్యాద్రి, సత్యనారాయణమూర్తి, నరసింహారావు, బత్తుల అనిల్, చుక్క దేవరాజు, అమర్ కుమార్, కారం శెట్టి ఆనంద్, కైలా జయసుధ తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల కుటుంబాల్లో ఆనందం : కందుల వేణు వర్ధన్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** కల్లుగీత కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు బుధవారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులపై కందుల వేణు వర్ధన్ హర్షం వ్యక్తం చేశారు కల్లుగీత కార్మికుల కుటుంబాల్లో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇది బీసీల ప్రభుత్వమని మరోసారి స్పష్టమైందని చెప్పారు కులవృత్తినే నమ్ముకొని ఇబ్బందులు పడుతున్న కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయించడం చారిత్రక నిర్ణయమని అన్నారు. జగన్ ప్రభుత్వం చీప్ లిక్కర్ ను తీసుకొచ్చి కల్లుగీత కార్మికులను రోడ్డున పడేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం బీసీలతోపాటు అన్ని వర్గాలకు ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. అని కందుల వేణు వర్ధన్ పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-ఆర్టీఓ సత్యనారాయణ ప్రసాద్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని ఆర్టీఓ సత్యనారాయణ ప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలలో భాగంగా బుధవారం నగరంలోని న్యూ కెనడి, నలంద ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులతో గౌతమ బుద్ధ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆర్టీఓ సత్యనారాయణ ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదారునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగా వస్తున్న వ్యక్తులు, వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ, మోటారు వాహనాల తనిఖీ అధికారులు పి పవన్ కుమార్, వి బాలకృష్ణ, జె అనిల్ కుమార్, పట్టణ సీఐ డి వినోద్ కుమార్, ఎస్ఐ వి శ్రీహరి బాబు లతో పాటు రవాణా శాఖ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనుమలపూడి, తంగెళ్ళమూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అనమర్లపూడి, తంగళ్ళమూడి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం క్షేత్ర ప్రదర్శన రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి పి.సంధ్యారాణి మాట్లాడుతూ ప్రస్తుతం మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును ఆర్థిక నష్టం పరిమితి స్థాయి మించి ఉందని తెలిపారు. దాని నివారణ కొరకు ఏమామెక్టిన్ బెంజోయేట్ ఎకరానికి 80 గ్రా. లేదా నోవాల్యూరాన్ ఎల్డిఈసి ఎకరానికి 400 ఎం ఎల్ లేదా సైనోటెరామ్ స్పైనోటూరామ్ 11.7 ఎస్ సి, ఎకరానికి 168 ఎంఎల్ చొప్పున మందులను మార్చి మార్చి ఏదో ఒక దానిని వారం నుంచి పది రోజుల వ్యవధిలో పిచికారి చేసి నివారించుకోవాలని తెలిపారు. ఒకటి,రెండు రకాల పురుగు మందులను కలిపి పిచికారి చేయరాదని, పురుగుమందుల మోతాదు ఎక్కువగాని, తక్కువగాని వాడరాదని తెలియజేశారు. పురుగు మందులను తట్టుకొని పెరిగే శక్తి పెరిగి తద్వారా వాడే పురుగు మందులు పనిచేయకపోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు ఆర్ వి.శివాజీ, ఎస్ వి శివరావులు, గ్రామ వ్యవసాయ సహాయకులు వై.గోపి. అనుమర్లపూడి, తంగళ్ళమూడి రైతులు పాల్గొన్నారు.

## నగర కమిషనర్‌కు మేయర్ సవాల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం తగదన్నారు. ఇప్పటికే అవినీతిలో మునిగితేలుతున్న కమిషనర్ అబద్దాలకోరని మరో మారు నిరూపించుకోవాల్సిన అవసరం లేదని హితవు పలికారు. విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన రూ. 9.24 కోట్ల విలువైన నిధుల అవినీతి పై నగర పాలక సంస్థలోని మేయర్ ఛాంబర్ నందు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బుడమేరు వరదల సమయంలో అన్ని మున్సిపాలిటీలు,కార్పొరేషన్లు సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో కమిషనర్ తమ దృష్టికి తీసుకురాగా వరద బాధితులకు అండగా ఉండాలని కమిషనర్ కి తానే సూచించానన్నారు. వరద బాధితుల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన రూ.9.24 కోట్ల నిధులపై కౌన్సిల్ సమావేశం నందు కౌన్సిల్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ సరైన సమాధానం ఇవ్వకుండా సభ నుండి వాకౌట్ చేసిన ఘటనను పునరుద్ఘాటించారు. బుడమేరువాగు ఘటనపై చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని కమిషనర్‌కి సూచించిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి సమావేశం జరగకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. గుంటూరు నగర పాలక సంస్థలో జరిగిన ఈ అవినీతిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. దీనిపై సీఎం, డిప్యూటీ సీఎం స్పందిస్తారని ఆశిస్తున్నా మన్నామని తెలిపారు. గత డిసెంబర్ 20న కౌన్సిల్ సమావేశం జరిగిందని అప్పటినుండి ఖర్చుల వివరాలు వెల్లడించాలని కమిషనర్ ను పదేపదే అడిగినప్పటికీ ఆయన స్పందించట్లేదని ఆరోపించారు.గుంటూరు నగర ప్రజల టాక్స్ ల ద్వారా సేకరించిన నిధులు గుంటూరు నగర అభివృద్ధికి వెచ్చించాలని, సదరు నిధులు గోల్మాల్ అవుతుంటే వాటిపై ప్రశ్నించే హక్కు తమకు ఉందని స్పష్టం చేశారు. రూ.9.24 కోట్ల నిధులు కమిషనర్ అనధికారుల ఖాతాల్లోకి జమయినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటనపై భవిష్యత్తులో న్యాయపోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామన్నామని తెలిపారు. బుడమేరు వరదల సహాయార్థం గుంటూరు నగర పాలక సంస్థ వెచ్చించిన రూ.9.24కోట్లకు లెక్కలను మేయర్ కు చూపించవలసిన బాధ్యత కమిషనర్‌కి ఉందన్నారు. గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నగర పాలక సంస్థలోని తమ చాంబర్ నందు తాను అందుబాటులో ఉంటానని, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, అలా కాని పక్షంలో ప్రజలు మరోలా అనుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు.

## టిడ్కో సముదాయంలో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మన మంగళగిరి మన లోకేష్ అంటూ టిడ్కో సముదాయం మార్మోగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని చదువు చాలా గొప్పదని దానికి కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని విద్యార్థులకు వివరించారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట పార్థసారథి, పడవల మహేష్, బోగి వినోద్, కారంపూడి అంకమ్మరావు, సంకా బాలాజీ గుప్తా, అబ్దుల్ మజీద్,గోవాడ దుర్గారావు, షేక్ రియాజ్, తాడిబోయిన మహేష్, జొన్నాదుల బాలకృష్ణ, షేక్ ఫిరోజ్, వాకా మాధవరావు, చెరకు పూర్ణ, వంగర హనుమాన్,కొల్లి వెంకటరావు, తుమ్మ మోహన రంగా,తోట శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.


ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు,
మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
ఆవల రవికిరణ్
కృష్ణాయపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు


ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు,
మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
కట్టెపోగు బసవరావు
మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్.సి.కమిషన్ మాజీ సభ్యులు

# పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు సృజనాత్మక అవార్డు




మంగళగిరి మేజర్ న్యూస్: బిజినెస్ మేనేజ్మెంట్ ఎడ్యుకేషన్‌లో సృజనాత్మక పద్ధతులు పాటిస్తోన్న ఎస్ఆర్ఎం వర్సిటీలోని పారి స్కూల్ ఆఫ్ బిజినెస్ కు జాతీయ స్థాయిలో ఉత్తమ బిజినెస్ స్కూల్ అవార్డు లభించింది. ఉన్నత ప్రమాణాలతో కూడిన పాఠ్య ప్రణాళికను రూపొందించడంతో పాటు సృజనాత్మక బోధనా పద్ధతులను పాటిస్తోన్న పారి స్కూల్ ను 2024 సంవత్సరానికి గాను ఉత్తమ బిజినెస్ స్కూల్‌గా ఎంపిక చేసినట్లు అకడమిక్స్ ఇన్ సైట్స్ మేగజైన్ పేర్కొంది. ఈ నెల 18న బెంగళూరులో జరిగిన మేగజైన్ ఎక్స్ లెన్సు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, పారి స్కూల్ డైరెక్టర్ ధర్మతేజలు నిర్వాహకుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో మూడేళ్ల కిందట ప్రారంభమైన పారి బిజినెస్ స్కూల్ ఎంబీఏ, బీబీఏ కోర్సుల నిర్వహణలో నూతన ఒరవడిని అవలంభిస్తోంది. పాఠ్య ప్రణాళిక రూపకల్పన, విశేష అనుభవం ఉన్న అధ్యాపకుల ద్వారా బోధనను కొనసాగిస్తోంది దీన్ని గుర్తించిన అవుట్లుక్ మ్యాగజైన్ గతంలో దక్షిణ భారత దేశంలోనే ఎమర్జింగ్ బిజినెస్ స్కూల్ గానూ, బెస్ట్ ఎమర్జింగ్ స్కూల్ గానూ గుర్తించింది. కేరీర్ 360 వెబ్ సైట్ ఇండియాస్ బెస్ట్ బిజినెస్ స్కూల్ గానూ గుర్తించింది. ప్రపంచ స్థాయి విద్యాబోధనతో పాటు ఉత్తమ ప్రమాణాలను కైవసం చేసుకోవడంలో పారి బిజినెస్ స్కూల్ ప్రతిభను కనబర్చింది. దీన్ని గుర్తించిన అకడమిక్ ఇన్సైట్స్ మేగజైన్ 2024 ఏడాదికి గానూ బెస్ట్ బిజినెస్ స్కూల్గా ఎంపిక చేసి అవార్డును ప్రకటించింది. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ మనోజ్కుమార్ అరోరాలు పారి స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్ను అభినందించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బూత్ కన్వీనర్లకు శిక్షణ

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బూత్ కన్వీనర్లకు శిక్షణా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి, తెనాలి టిడిపి ఇంచార్జ్ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఆలపాటి రాజేంద్రసాద్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని, ఆయన గెలుపు సమాజానికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ప్రతి ఓటరు ను కలవాల్సిన అవసరం ఉందని ఇప్పటి నుండే వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభించి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాటగా ప్రతి ఓటరును చైతన్యం చేయాలని నేతలు సూచించారు. కార్యక్రమంలో ఖుద్దూష్, తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, మల్లవరపు విజయ్, వసంతం అశోక్ వర్ధన, కౌన్సిలర్ దివి అనిత, అక్కిశెట్టి వేంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




# కృత్రిమ మేధస్సుతో వ్యవసాయంలో పెను మార్పులు

## కెఎల్ యూ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ

## థాయిలాండ్ యూనివర్సిటీతో కెఎల్ వ్యవసాయ కళాశాల అవగాహనా ఒప్పందం



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** థాయిలాండ్ కు చెందిన స్కూల్ ఆఫ్ రెన్యూవబుల్ ఎనర్జీ మయిజో యూనివర్శిటీతో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని వ్యవసాయ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కెఎల్ యు వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ బుదవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల మార్పు, వ్యవసాయ పరిశోధనలలో భాగస్వామ్యం, విద్యార్థులకు ఉమ్మడి ఇంటర్న్ షిప్ లను కల్పించడంతో పాటు కృత్రిమ మేధస్సు (ఎఐ) తో వ్యవసాయంలో పెను మార్పులకు శ్రీకారం చుట్టడానికి ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో ఎఐ టెక్నాలజీ సాయంతో వ్యవసాయం రంగంలో పెనుమార్పులకు రంగం సిద్దమవుతోందన్నారు. వ్యవసాయ పరిశోధనలలో థాయిలాండ్ కు చెందిన స్కూల్ ఆప్ రెన్యూవబుల్ ఎనర్జీ మయిజో యూనివర్శిటీతో కలిసి తాము మరిన్ని పరిశోధనలు చేయనున్నట్లు తెలిపారు. కెఎల్ వ్యవసాయ కళాశాల విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ మాట్లాడుతూ తమ వర్శిటీ థాయ్ లాండ్ యూనివర్శిటీతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడంతో కెఎల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఇంటర్న్ షిఫ్ లతో పాటు, ఉద్యోగాలలో కూడా మంచి అవకాశాలు వస్తాయని దీమా వ్యక్తం చేశారు. అనంతరం అవగాహనా ఒప్పందాలపైన కెఎల్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావుతో పాటు స్కూల్ ఆప్ రెన్యూవబుల్ ఎనర్జీ మయిజో యూనివర్శిటీ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ యు వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, కెఎల్ వ్యవసాయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ పి.రత్నప్రసాద్, విభాగాధిపతి డాక్టర్ బి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ పట్ల యువత అవగాహనతో ఉండాలి : ఘట్టమనేని గణేష్



**గుంటూరు మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఉన్న పరీక్షల సమయంలో డ్రగ్స్ పట్ల యువత అవగాహనతో ఉండాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) మీడియా కోఆర్డినేటర్ ఘట్టమనేని గణేష్ ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రస్తుత సమాజంలో మత్తు పదార్థాల సమస్య కీలకంగా మారిందని గత ప్రభుత్వం చేసిన పొరపాట్లతో రాష్ట్రంలో గంజాయి రాజ్యమేలిందని ఇప్పుడు దాన్ని కట్టడి చేసేందుకై కూటమి ప్రభుత్వం ఎంతగానో శ్రమిస్తుంది అన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో ఒత్తిడిని అధిగమించేందుకై కొందరు చెడు స్నేహితుల మాటలు విని డ్రగ్స్ తీసుకుంటున్న యువత ఆ ఊబిలో కూరుకుపోవడం వాళ్ళ జీవితాలను నాశనం చేసుకోవడం తప్పుదని హెచ్చరించారు. ఏకాగ్రతతో చదివితే మానసిక ఒత్తిడిలు దూరమవుతాయి అన్నారు. ఆదివారం గుంటూరు టూ టౌన్ ఎక్సైజ్ పోలీసులు గుంటూరు జిల్లాలో మొదటి కోకేన్ కేసును పట్టుకోవడం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు. అనంతరం ముద్దాయిలు అరెస్టు చేసినందుకు ఎక్సైజ్ శాఖకు కృతజ్ఞతలు తెలుపుతూ అస్సలు రాష్ట్రానికి కొకెను సప్లై చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలని కోరారు. కళాశాల విద్యార్థులు టార్గెట్ గా ఈ బిజినెస్ జరుగుతుందని కళాశాలపై ప్రత్యేక దృష్టిని పోలీస్ శాఖ ఉంచాలని కోరారు.

## రెండు గ్రామాలలో పొలం పిలుస్తోంది..



**యడ్లపాడు, మేజర్ న్యూస్:** మండలంలోని యడ్లపాడు మరియు తిమ్మాపురం గ్రామాలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రము లో యడ్లపాడు మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. సరిత క్షేత్ర స్థాయిలో రబీ సీజన్లో సాగు చేస్తున్న శనగ పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం 60-70 రోజుల వ్యవధిలో ఉన్న శనగ పైరును అక్కడక్కడ ఎండు తెగులు ఆశించినందున Blitox లేదా carbendazim పొడిని 3గ్రా లీటరు నీటికి కలిపి డ్రెంచింగ్ చేసుకోవాల్సింది గా రైతులకు సూచించారు. అలాగే కొత్తగా సాగు చేస్తున్న 776 శనగ రకాన్ని పరిశీలించి ప్రస్తుతం చెప్పట్టవలసిన సస్య రక్షణా చర్యలను వివరించారు. అలాగే ప్రస్తుతం సాగు లో ఉన్న మొక్కజొన్న , మినుము మరియు పెసర పైర్లను కూడా పరిశీలించి రైతులు చెప్పట్టవలసిన తగు సస్య రక్షణా చర్యలను వివరించారు. ఈ కార్ర్యమంలో య డ్లపాడు, తిమ్మాపురం గ్రామ నాయకులు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది కె. శ్రీనివాస్, షేక్ఆయేషా పాల్గొన్నారు.

## మహిళలల అభివృద్ధికి "ఉల్లాస్"



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** డ్వాక్రా మహిళలలు సంతకాలు చేసే విధంగా చదవడం, రాయడం వంటివి నేర్చుకోవాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ ప్రోగ్రాం నిర్వహిస్తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా శ్రీనిధి ఏజీఎం రంతు చిన్న బుల్లయ్య, ఏపిఎం ఎన్. రామాంజనేయులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు జి. సుజాత, సీసీలు కొండలు, వెంకట్రావు, హనుమంతరావు, రాజశేఖర్, గ్రామ సమాఖ్య అధ్యక్షులు, వివో ఏలు పాల్గొన్నారు.

## పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన గుంటూరు కమిషనర్



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన ల బదిలీల్లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా భాధ్యతలు తీసుకున్న ఎస్. సురేష్ కుమార్ ని బుధవారం రాష్ట్ర సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కలిసి, మొక్కను అందించిన గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు.

# అరండల్ పేట, బ్రాడీపేట రోడ్ల మీద ఆక్రమణలను తొలగించాలి

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ మేజర్ న్యూస్ :**

శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, నిర్మాణ పనుల వలన వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా అరండల్ పేట, బ్రాడిపేటల్లో రోడ్ల మీద ఆక్రమణలను యుద్ధప్రాతి పదిన తొలగించడానికి, ఆయా ప్రాంతాల్లో రోడ్ల మరమత్తులను చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఎఎస్ గారు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం అరండల్ పేట 1వ లైన్, బ్రాడీపేట 1, 4వ లైన్ లు, లాడ్జి సెంటర్ నుండి బ్రాడిపేట వైపుగా కంకరగుంట ఆర్యుబికి వచ్చే మార్గం, డొంక రోడ్ తదితర ప్రాంతాల్లో జిఎంసి పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్ఓబి నిర్మాణ పనులు ప్రారంభమైతే ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున, రోడ్ల ఆక్రమణల తొలగింపు, రోడ్ల మరమత్తులను తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రధానంగా డొంక రోడ్, బ్రాడిపేట, అరండల్ పేటల్లోని రోడ్లు ఆక్రమణలతో, పలు భవనాలు రోడ్ మీదకు ర్యాంప్ ల ఏర్పాటుతో కుచించుకుపోయాయని, పట్టణ ప్రణాళిక అధికారులు యుద్ధప్రాతిపదికన తొలగించడానికి చర్యలు తీసుకోవా లన్నారు. ఆక్రమణలు తొలగింపు వెంటనే రోడ్ మరమత్తులు పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించి, కమర్షియల్ సంస్థలు, టిఫిన్ బండ్లు వారు రోడ్ల మీద, డ్రైన్లలో వ్యర్థాలు వేస్తున్నారని, అటువంటి వారిని గుర్తించి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. వార్డ్ సచివాలయాల వారీగా డంపింగ్ పాయింట్స్ లేకుండా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించడంపై ఇన్స్పెక్టర్లు, ఎస్ఎస్ లు దృష్టి సారించాలన్నారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఏసిపిలు రెహ్మాన్, మల్లికార్జున, ఎస్ఎస్ సోమశేఖర్, టిపిఎస్ లు, ఏఈఏలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్సై ఎస్.వెంకట రవి





**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** యువత మాదకద్రవ్యాలు బారిన పడరాదని, మత్తుపదార్థాలకు దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని దుగ్గిరాల ఎస్సై ఎస్. వెంకట రవి అన్నారు. యువజన సర్వీసుల శాఖ కమిషనర్ మరియు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ సెక్యూరిటీ డ్రగ్ అబ్యూస్, ఈ వ్ టీజింగ్ మరియు ఉమెన్ ట్రాఫికింగ్ లపై బుధవారం దుగ్గిరాల మండల పరిధిలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించగా యువజన సర్వీసుల శాఖ స్టెప్ మేనేజర్ బి. రాధిక, దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాల రవాణా లాంటి నేరాలకు పాల్పడరాదని, ఒకసారి పట్టుబడితే జీవితం నాశనం అవుతుందని ,తల్లిదండ్రుల గురువుల కలలు నెరవేరవని భవిష్యత్తు అంధకారం అవుతుందని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా క్రైమ్స్, ఫైనాన్షియల్. క్రైమ్స్ గురించి బాధితులు ఎవరైనా ఉంటే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినయెడల తగు చర్యలు తీసుకుని న్యాయం చేకూరుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి వాటి నుండి ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ స్టెప్ మేనేజర్ బి. రాధిక మాట్లాడుతూ ఈ వ్ టీజింగ్కు పాల్పడరాదని, పాల్పడితే చట్టపరిధిలో తగు శిక్షలను అనుభవించాలని, కావున యువత భవిష్యత్తును ఉత్తమ రీతిలో తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్. శివ సుబ్రహ్మణ్యం, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యా,ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 7:30 గంటలకు పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి షేక్ రియాజ్ ఆధ్వర్యంలో చిన కాకాని షైన్ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం, ఉదయం 7:30 గంటలకు తెలుగుయువత నాయకులు తోట గౌరీ శంకర్ ఆధ్వర్యంలో మంగళగిరి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం వద్ద అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు టీడీపీ నాయకులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమం, ఉదయం 8:15 లకు మంగళగిరి పట్టణ, రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డా యంఎస్ఎస్ భవన్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటలకు మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధా రోడ్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ప్రారంభించనున్నారు. ఉదయం 9:15 గంటలకు ఎల్. ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఐ క్యాంపు, ఉదయం 9:15 గంటలకు మంగళగిరి ఆటో నగర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని ఆటోనగర్ మొదటి లైన్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 9:30 గంటలకు మంగళగిరి,నవులూరు క్రికెట్ స్టేడియంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ఫైనల్ మ్యాచ్ను ఎంపీ సాన సతీష్ ప్రారంభించనున్నారు. ఉదయం 10 గంటలకు టీడీపీ నాయకులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో పాత మంగళగిరి జి ఆర్ స్కూల్ వద్ద బుక్స్ పంపిణీ కార్యక్రమం,ఉదయం 10:30 గంటలకు 10 వ వార్డు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో నాంచారమ్మ చెరువు ఆంజనేయ స్వామి గుడి వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం 30 వ వార్డు టీడీపీ కమిటీ ఆధ్వర్యంలో భైరబోయిన శివశంకర్ ఇంటి వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు సొలారా డాట్ ఇన్ ఆధ్వర్యంలో వీవర్స్ కాలనీ స్కూల్లో థర్మల్ వాటర్ బాటిల్స్ అందజేయనున్నారు. ఉదయం 11 గంటలకు టీడీపీ నాయకులు జగ్గారపు రాము ఆధ్వర్యంలో పాత మంగళగిరి ప్రాథమిక పాఠశాల కు ఆర్వో ప్లాంట్ బహుకరణ కార్యక్రమం, కేక్ కటింగ్ కార్యక్రమం, టీడీపీ నాయకులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ చైతన్య వృద్ధాశ్రమం లో వృద్ధులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం 11:30 గంటలకు నవులూరు స్టేడియంలో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 3 విజేతలకు బహుమతుల ప్రధానం చేయనున్నారు. ఉదయం 11:30 ఎన్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో షరాఫ్ బజార్ లో కేక్ కటింగ్ కార్యక్రమం, టీడీపీ యువత నాయకులు కొల్లి సురేష్ ఆధ్వర్యంలో ఉండవల్లి కరకట్ట చిగురు ఆశ్రమం లో కేక్ కటింగ్ కార్యక్రమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు టీడీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద తోపుడు బండ్లు, ట్రై సైకిల్స్ పంపిణీ, అన్నదానం కార్యక్రమం, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ సుభాని ఆధ్వర్యంలో శ్రీ చైతన్య వృద్ధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం , మధ్యాహ్నం 12:30 గంటలకు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాయపూడి కిరణ్, కంభం సాయి చంద్ ల ఆధ్వర్యంలో చినకాకాని షైన్ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు మంగళగిరి పీఎంఏవై - ఎన్టీఆర్ నగర్ (టిడ్కో) టీడీపీ మహిళా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం, సాయంత్రం 5:30 గంటలకు టీడీపీ నాయకులు గోసాల రాఘవ ఆధ్వర్యంలో కాజ గ్రామం ఆమోదిని ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు మంగళగిరి గౌతమ బుద్దా రోడ్డు మయూరి టెక్ పార్క్ ఎదురుగా మీయామీ కేఫ్ పక్కన ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో మెగా లైవ్ మ్యూజిక్ షో కార్యక్రమం నిర్వహించనున్నారు.

# విద్యార్థి దశ నుండే రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : డిఎస్పీ జి.భానోదయ










**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** రహదారి భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలని, మన కోసం మన వాళ్ళు ఉన్నారని, మన సంరక్షణ కోసమే మన చట్టాలు ఉన్నాయని క్షణ కాలంలో చేసే పొరపాటు వల్ల మన ప్రాణాలకే ముప్పు వస్తుందని నల్లపాడు సిఐ కే వంశీధర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పి జి భానోదయ ఆధ్వర్యంలో నల్లపాడు సిఐ కే వంశీధర్ పర్యవేక్షణ లో బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. రహదారి భద్రత నియమాలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ జి వి ఆర్ కళాశాల విద్యార్థులతో బుడంపాడు గ్రామం నుండి జాతీయ రహదారి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ డిఎస్పి జి భానోదయ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు

**మన సంరక్షణ కోసమే మన చట్టాలు**
**నల్లపాడు సిఐ కే వంశీధర్**

హెల్మెట్ ధరించి ప్రాణ రక్షణ పొందాలని సూచించారు. విద్యార్థి దశ నుండే రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ర్యాలీ అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన సంఘటనలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాల స్థితిగతులను సవివరంగా విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాల పట్ల అవగాహన కలిగి ఉంటేనే రోడ్డు ప్రమాదల నివారణకు మార్గం సుగుమం అవుతుందని డిఎస్పీ జి భానోదయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లపాడు ఎస్ఐ జనార్ధన్, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు పోలీస్ సిబ్బంది, జివిఆర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు పోలీస్ సిబ్బంది సస్పెండ్ : జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** పోలీస్ సర్వీస్ నియమాలకు విరుద్ధంగా నగదు అప్పు తీసుకుని చెల్లించని ఘటనల్లో ముగ్గురు పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసారు. సస్పెండ్ అయిన ముగ్గురు పోలీస్ సిబ్బంది తమ సహోద్యోగులు, స్నేహితులు, తెలిసిన వారు, చిట్ ఫండ్ సంస్థలు, ప్రైవేటు ఆర్థిక లావాదేవీల సంస్థల వద్ద ప్రామిసరీ నోట్లు, బ్యాంకు చెక్కులను తనఖా పెట్టీ ఋణాలు తీసుకుని వాటిని చెల్లించక పోవడం వల్లనే వీరిపై శాఖపరమైన క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరిగినదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేసారు. సస్పెండ్ అయినా వారిలో ఒక ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఒక ఏఆర్ కానిస్టేబుల్ , ఒక హొంగార్డు ఉన్నారని చెప్పారు. వీరు ముగ్గురు ఆంధ్ర ప్రదేశ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ (ప్రవర్తన) నియమాలు-1964 లోని మూడవ నిబంధన ఉల్లంగించినారని వెల్లడించారు. ఈ కారణంగానే వీరి ముగ్గురిని ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) నియమాలు - 1991 లోని 8(1)వ నిబంధన ప్రకారం సస్పెండ్ చేయడం జరిగినదన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఎవరైనా పోలీస్ సర్వీస్ నియమాలకు విరుద్ధంగా ఏవైనా ఆర్థిక పరమైన లావాదేవీల్లో పాల్గొన్న, మధ్యవర్తిత్వం వహించినా వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్ని విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులను హెచ్చరించారు.

18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో 'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపల్లి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 | ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.


## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి (కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |


HAPPY BIRTHDAY
ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు,
మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
జంగాల సాంబశివరావు
తాడేపల్లి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు,
మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు


ప్రియతమ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు,
మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యులు
శ్రీ నారా లోకేష్ గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
HAPPY BIRTHDAY
కళ్ళం రాజశేఖరరెడ్డి
తెలుగు రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు